# క్రైస్తవ విశ్వాస పునాది రాళ్ళు

**(FOUNDATON STONES OF THE CHRISTIAN FAITH)**

**బైబిలు గ్రంథము దేవుని మాట వలన వ్రాయబడియున్నది (బైబిలు గ్రంథము దేవుని వాక్యమై యున్నది**

**(THE BIBLE IS THE WRITTEN WORD OF GOD)**

---

**Writer: Pastor . R.WEY,**

**2 తిమోతి 2 : 15** "దేవుని యొదుట యోగ్యుని గాను, సిగ్గు పడనక్కరలేని పనివానిగాను **సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను** నిన్ను నీవే దేవుని యొదుట కనబరుచుకొనుము". – మన పట్ల దేవుని చిత్తము –

**2 పేతురు 1 : 19** ఇంతకంటే స్థిరమైన ప్రవచన వాక్యమనకున్నది. తెల్ల వారి వేకువ చుక్క మీ హృదయములో ఉదయించు వరకు ఆ వాక్యము చీకటి గల చోటున వెలుగిచ్చు దీపమైనట్టున్నది.

**యోహాను 17 :17** సత్యమందు వారిని ప్రతిష్ట చేయుము నీ వాక్యమే సత్యము

**యోహాను 14 : 6** యేసు – నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప ఎవడును తండ్రియొద్దకు రాడు.

**యోహాను 28 :16** ప్రభువగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచ్చున్నాడు. – సీయోనులో పునాదిగా రాతిని వేసినవాడను నేనే అది పరిశోదింపబడిన రాయి అమూల్యమైన తలరాయి బహు స్థిరమైన పునాదియైన మూల రాయియై యున్నది విశ్వసించువాడు కలవరపడడు.

**1 కొరింధి 3 : 11** వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు ఆ పునాది క్రీస్తే.

**– దేవుని వాక్యమునకు సాటియైన గ్రంథము లోకములో మరొకటి లేదు**

**(There is no book in the whole world, as the written word of God)**

1. మనుష్యులు పరిశుద్ధాత్మ ప్రేరేపణ వలన (వ్రాయుటకు ప్రారంభించెను) వ్రాసి యుండెను.
2. మానవులు ఏమి తెలుసుకొనవలెనని దేవుడు కోరెను దానినే వారు వ్రాసియుండిరి.

   **2 పేతురు 1 : 20** ఒకడు తన ఊహను బట్టి చెప్పుట వలన లేఖనములలో ఏ ప్రవచనం పుట్టనేరదని మొదట గ్రహించవలెను."

   **2 పేతురు 1 : 21** ప్రవచనము మనుష్యుని ఇచ్చను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగా పలికిరి.

   మత్తయి 4 వ అద్యాయములో యేసు సాతానుకు జవాబిచ్చిన విధానమునము జ్ఞాపకము చేసుకోవాలి. లేఖనములో ఏమి వ్రాయబడి యున్నది, ఆజ్ఞ ఏమిటి అని సాతానుకు జ్ఞాపకము చేసెను. యూదుల అదికారి నిత్యజీవమునకు వారసుడనగుటకు నేనేమిచేయవలెను ( మార్కు 10 : 17, లూకా 10 : 25, 18 : 18) అని యేసునడిగినపుడు లేఖనములు ఏమి చెప్పుచున్నవి? అని యేసు అతనిని తిరిగి ప్రశ్నించాడు.

- **యేసు ప్రతి సంధర్భాలలో కూడా లేఖనములనెత్తి మాట్లాడేవాడు అవి దేవుని వలన వ్రాయబడినవి మరియు విలువైనవి –**

కావున మానవుల అవివేకపు తలంపులు మరియు అభిప్రాయాల వలన దేవుని వాక్యము త్రోసి పుచ్చరాదు. ఆదికాండము నుండి ప్రకటన గ్రంథము వరకు మనకు దేవుని వాక్యమైయున్నది.

## II తాళపు చెవులు (KEYS)

1. దేవుని వాక్య మంతయు సత్యమని నమ్మట.
2. దేవుని వాక్యము సరిగా విభజించుటను, పరిశీలించుటను గ్రహించుట.

* బైబిలు గ్రంథము దేవుని వలన కలిగినది.

### మొదటి బాగం – పాత నింబంధన
### Part -1 - OLD TESTAMENT

1. ఇది మానవునికి ఇయ్యబడిన దేవుని ప్రత్యక్షత – ఆయన (దేవుని) గురించి – మరియు మానవుని గురించి.)
2. ఆయన అద్వితీయుడు,ప్రభువు, రక్షకుడు, రాజు,సృష్టికర్త – వేరొకడును లేడు.
3. పైన ఆకాశమందే గాని, క్రింద భూమియందేగాని ఆయనలాంటి వారు మరొకడులేడు.
4. ఆయన అద్వితీయుడు (ఒక్కడే) – అనేకమంది దేవుళ్ళు (దేవతలు) కాదు.
5. **(మలాకీ 3.6)** ఆయన ఒక్కడే సత్యవంతుడు, మార్పులేని వాడని తన ప్రజలైన ఇశ్రాయేలీయులకు దేవుని యొక్క ప్రత్యక్షత ఆయన ఒక్కడే ఆరాదనీయుడు, ఆరాధనకు యోగ్యుడు.

**ద్వితి 6:3** కాబట్టి ఇశ్రాయేలూ, నీ పితరుల దేవుడైన యెహోవా నీతో చెప్పిన ప్రకారము పాలు తేనెలు ప్రవహించు దేశములో మేలు కలిగి బహుగా అభివృద్ధి నొందునట్లు నీవు వాటిని విని అనుసరించి నడుచుకొనవలెను.

**ద్వితి 6:4** ఇశ్రాయేలూ వినుము. మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా

**ద్వితి 6:5** నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణ ఆత్మతోను నీ పూర్ణశక్తితోనునీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను.

**ద్వితి 6:6** నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను.

ఆదియందు భూమ్యాకాశములు ఆయన (దేవుని) మాటవలన కలిగినట్లుగా చూడగలము.

**ఐగుప్తులో 400 సం॥ల తరువాత, ఇశ్రాయేలీయుల రక్షణకు దేవుని వాగ్ధానాలు:**

**మోషేకు:** నిర్గ 3:8 ఐగుప్తీయుల చేతిలో నుండి వారిని విడిపించుటకు ఆ దేశములో నుండి విశాలమైన మంచి దేశమునకు అనగా పాలు తేనెలు ప్రవహించు దేశమునకు నడిపించుటకు దిగివచ్చి ప్రవహించు దేశమునకు నడిపించుటకు దిగివచ్చి యున్నాను.

* అనేకమైన సూచనలు మరియు అద్భుతాలు ద్వారా దేవుడు వారిని (ఇశ్రాయేలీయులను) ఐగుప్త బానిసత్వములోనుండి రక్షించెను.

* 40 సం॥లు అరణ్యము గుండా నడిచిరి ఆ కాలవ్యవధిలో అవిశ్వాసులు, తిరుగుబాటు దారులు అనేకమంది మరణించిరి.

* వారు ఇశ్రాయేలీయులు అరణ్యములో దేవునికి గుడారమను నిర్మించిరి. ఆ గుడారము మరియు యాజకుల నియమావళి రాబోవు వాటి యొక్క చాయ (నీడ) యై యున్నది.

40 సం॥రాల అరణ్యయాత్ర అంతమున మోషే మరణించెను.

* యెహోషువా వారిని వాగ్ధాన దేశమునకు నడిపించెను – దేవుడు మరొక నాయకుని వాడుకొనెను, వారు యోర్ధాను నదిని దాటిరి మరియు కనానీయులతో యద్ధము జరిగెను.
* దేవుడు వారికి రాజులను మరియు ప్రవక్తలను ఇచ్చియుండెను.
* రాజైన సొలోమోను మొదటి దేవాలయమును నిర్మించెను.
* అవ్ నెల 9 వ దినమున ప్రవక్తయైన యిర్మియా కాలములో ఆ దేవాలయమును బబులోనీ యులు నాశనము చేసిరి.

  ఆ సమయములో యూదులు బబులోనునకు 70 సం॥లు చెరగా కొనిపోబడిరి.
* విడిచిపెట్టబడిన యూదులు భయపడి ఐగుప్తులో భద్రతను వెదుకుచూ, వారి దేశమును విడచి మరలా ఐగుప్తులోనికి వెళ్లిరి. 70 సం॥ల బబులోను చెర తరువాత ఇశ్రాయేలుకు తిరిగి వచ్చిరి.
* తిరిగి ఐగుప్తునకు వెళ్ళిన మరికొందరిని గూర్చి ఏమి జరిగిందో తెలియదు.
* వారు తిరిగి మరలా దేవాలయపుగోడలను పునర్మించిరి.
* ఎక్కువ కాలము యూదులనేకమంది దేవున్ని సంతోష పరచలేకపోయిరి. ప్రతివాడు వాని కిష్టమైన రీతిలో చేయుచుండిరి. తద్ఫలితంగా చివరి ప్రవక్తగా మలాకి లేపబడియుండెను.

* దేవుడు 400 సం॥రాలు వారితో ఏ విధంగా మాట్లాడలేదు. వారికిష్టమైన మార్గములో వారు నడుచుకొనుటకు దేవుడు వారిని వదలివేశాడు. 400 సం॥రాలు అనగా మలాకి ప్రవక్త అనంతరం దేవుని మార్గము సరాళము చేయుటకు పంపబడిన బాప్తిస్మమిచ్చు యోహాను కాలము వరకు.

**ఇశ్రాయేలీయుల ప్రవక్తలు (The Prophets of Israel):**

దేవుని ఆత్మ చేత అభిషేకించబడి దేవుని పక్షంగా మాట్లాడుటకు, ప్రవచించుటకు వారు పిలువబడిరి. వారి ద్వారా దేవుడు ప్రజలతో మాట్లాడుచుండెను.

అయితే వారి మధ్యలో అనేకమంది అబద్ధ ప్రవక్తలు పుట్టుకువచ్చిరి. అది పెద్ద సమస్యయై యుండెను. సంఖ్యా 13 వ అధ్యాయం, యిర్మియా కాలములో ప్రజలు భయంకరమైన దుర్వ్యవస్థలో ఉండిరి. ఎవరును ఆయన మాటలను నమ్మలేదు. బోదకునికి భయంకరమైన చెడ్డ అనుభవమేమంటే వారు (ప్రజలు) దేవుని వాక్యము నమ్మక అబద్ధప్రవక్తలను వెంబడించడం.

* ప్రవక్తయైన యెషయాకాలములో ఎక్కువ మంది ప్రజలు దేవుని నామమునకు లోబడలేదు అనేకమంది ఆయన నామమును దిక్కరించిన వారుగాయుండిరి. మరియు వారి గృహాలలో విగ్రహాలను పెట్టుకొని వాటిని పూజించుచు పర్వతాలపై దేవతా స్థంభములను, బలిపీటము లను నిర్మించుకొని ఆరాదించుచుండిరి.

* ఆ కాలములో దేవాలయమునకు నాశనము సంభవించెను.
కీర్తనలు 106:21 ఐగుప్తులో గొప్పకార్యములను హాము దేశములోని ఆశ్చర్యకార్యములను వారు మరచిపోయరి. నాశన కాలము సమీపంగా ఉందని యెషయా హెచ్చరించెను. యిర్మీయా యెషయాను వెంబడించెను.

క్రీస్తు పూర్వము 700 సం॥ యెషయ్య కాలములో ఉన్న దేవుడు ఇప్పుడు కూడా ఉన్నాడు. అట్టి గొప్ప దేవుడు అద్భుతంగా యెషయా ద్వారా ప్రజలతో మాట్లాడి యుండెను.

* ఆయన రక్షకుడు, ఆయన ఒక్కడే వారిని రక్షించువాడు. వారిని దేని నుండి రక్షించును? దేశములో, వారు కలిగియున్న దేవాలయమును, మరియు వారి యాజకత్వము మొదలగు వాటిని అనేకమంది యూదులు వారి క్రియల ద్వారా అర్పణల ద్వారా రక్షింప బడతామనే తలంపు కలిగియుండి, వారు ఆయనను ప్రేమించడము సేవించడము నిర్లక్ష్యము చేసిరి. అయితే 1000 ఎడ్లు మరియు గొర్రెల రక్తము చిందింపబడడం ద్వారా అర్పించే అర్పణ యందు ఆయన లక్ష్యముంచడని తుదకు ఆయన నామమందు విశ్వాసముంచి ఆయనకు పూజించడము ఆయన చిత్తము అని గ్రహించి యుండిరి.

## ఈ ప్రవచనాలలో దేవుని ఉద్దేశ్యము ఏమిటి?

### (What is God's Purpose in these Prophesies)

ఆదాము యొక్క అవిదేయత వలన సాతాను సామ్రాజ్యములో దాని ఆదిపత్యము క్రింద నలిగిపోతున్న మానవాళి యొక్క పాపములను విమోచించి సాతాను అధికారమునుండి విడిపించు నని ప్రకటించుట.

సాతాను నుండి తాళపు చెవిని తీసుకొని మరలా దేవుడు ఈ భూమిపైన నీతియుక్తమైన పరిపాలన జరిగించును.

ఇది ఎలా చేయబోవుచున్నాడు? పాతనిబంధన ప్రవక్తలు దీనిని ఒక పఠంగా చూపించుటకు ప్రయత్నించిరి. వారి ప్రవచనాలు అర్థము చేసుకోవడానికి ఆనాటి ప్రజానీకానికి కష్టంగా ఉంది. ఎందుకనగా ఏమి జరుగుతుందో తెలియజేసినప్పటికి అది ఒక మర్మంగా బయటపరచబడింది. ఎవరును అర్థంచేసుకొనలేరు. పడిపోయిన దేవదూతలు కూడా దీనిని గుర్తించలేకపోయిరి. దేవ దూతలకు కూడా లేని గొప్ప బాగ్యమును దేవుడు మనకు అనుగ్రహించాడు. దేవునికి స్తోత్రము కలుగును గాక!

**1 కొరిందీ 2:6** పరిపూర్ణులైన వారి మధ్య జ్ఞానమును బోదించుచున్నాము. అది ఈలోక జ్ఞానము కాదు, నిరర్థకులై పోవుచున్నయా లోకాదికారుల జ్ఞానము కాదు (వివిద ఆత్మీయ పాలకుల వలన ఈ విశ్వము విభజించబడెను. ఈ పాలకులు అధిపతులుగా పిలువబడిరి).

**1 కొరిందీ 2:8** అది ఈ లోకాదికాదులలో ఎవకిని తెలియదు, అది వారికి తెలిసి యుండిన యెడల మహిమాస్వరూపియగు ప్రభువును సిలువ వేయక పోవుదురు.

యేసును చంపాలనుకొన్నవారి వెనుక ఒక శక్తి యుండెను. వారు గుంపుగా యేసును సిలువ వేయుమని కేకలు వేసిరి. ఆ గుంపు యొక్క శక్తిని ఆపుటకు పిలాతు చేతకాకపోయెను. వారు ఆత్మీయ గ్రుడ్డి తనము కలిగి యుండిరి వారేమి చేయుచున్నారో వారికి తెలియక పోయెను. అందు వలననే యేసు సిలువపై తండ్రీ వీరేమి చేయుచున్నారో. వీరికి తెలియదు గనుక వీరిని క్షమించమని ప్రార్థించెను యేసు క్షమించడము వలన వారు కనికరింప బడిరి. కావున వారి జీవితాలు మార్చబడే గొప్ప సువార్త వారికి విన బడింది.

**దేవుని ప్రత్యక్షతలు:**

* జన్మస్థలము – బెత్లెహేము (మీకా 5:2, 2:1)
* మెస్సీయా యొక్క దైవ స్వభావము:
* యెషయా 53 వ అధ్యాయంలో – ఆయన మరణము – పాతిపెట్టబడుట – మరియు ఆయన పునరుతత్థానము.
* కీర్తన 16:10 లో ఎందుకనగా నీవు నా ఆత్మను పాతాళములో విడిచిపెట్టవు నీ పరిశుద్ధుని కుళ్ళు పట్టనియ్యవు.
* పరిశుద్ధుడైన అద్వితీయదేవుడు: ఇద్దరు లేక ముగ్గురు పరిశుద్ధులు లేరు.
* ఆయన దేవుని కుమారునిగా పిలువబడెను, కుమారుడైన దేవుడు కాదు.
* మనుష్యులలో ఒకనిగా ఆయన బెత్తెహేములో యుండెను – కుమారుడు, శరీరము, మానవుడు.

**రెండవభాగం – నూతన నిబంధన**

**(Part - 2 - NEW TESTAMENT)**

**నూతన నిబంధన బాగాలు (The Division of the New Testament) (27 Books)**

**I. (The 4 Gospels) నాలుగు సువార్తలు:**

**1) మత్తయి 2) మార్కు 3) లూకా 4) యోహాను**

**సువార్తలలో మనము ఏమి కనుగొనగలము (What do we find in the Gospels?)**

**యేసును గూర్చి నేర్చుకొనగలము.**

1. బాప్తిస్మమిచ్చు యోహాను పరిచర్య
2. యేసుక్రీస్తు జననము.
3. యేసుక్రీస్తు జీవిత విదానము.
4. యేసు శిష్యుల యొక్క పిలుపు
5. యేసు చేసిన మహత్కార్యాలు, సూచనలు, బోదనలు
6. యేసు సిలువ మరణము, పాతిపెట్టబడుట మరియు ఆయన పునరుత్థానము
7. యేసు శిష్యులకు ఇచ్చిన ఆజ్ఞలు.

**సువార్తలలో ఏమి కనుగొనలేము (What we don't find in the Gospels)**

1. క్రైస్తవ సంఘము స్థాపించలేదు (మత్త 16 : 18)
2. ఒక్క వ్యక్తి పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందదు (యోహాను 7 : 38)
3. మరియను లేదా అపోస్తలులను ఆరాదించలేదు. (యోహాను 2:5, మత్త 12 : 46–50)
4. మోషే ధర్మశాస్త్రము యేసు మరణము వరకే వర్తిస్తుంది (రోమా 10:4, గలతీ 5:4)
5. ఒక వ్యక్తి తిరిగి జన్మించదు (యోహాను 3:1–5)

* ప్రజలు మారుమనస్సు మరియు యేసు వలన పాపక్షమాపణ పొందుట.
సిలువపై దొంగ (లూకా 23:43)
పక్షవాయువుగలవాడు (మార్కు 2:5)

అయితే **(But)** :– యేసుక్రీసు మరణము నుండి పునరుత్థానుడై మరియు పెంతెకోస్తు పండుగ దినమున తన ఆత్మను క్రుమ్మరించకపోతే సంపూర్ణ రక్షణ సాధ్యము కాదు.

ప్రాముఖ్యత **(Important)**:– అపోస్తలుల కార్యముల గ్రంథములో చూచినట్లయితే సంఘము ఆవిర్భావమైన ట్లుగా కనుగొనగలము. సువార్త అధికారము అపోస్తలులకు యేసు వలన అనుగ్రహింపబడింది.

**2. అపోస్తలుల కార్యముల గ్రంథము (The Book of Acts): :-**

**సంఘు ఆవిర్భావము మరియు దాని వర్తమానము**

**(The Birth of the Church and its message):**

అపో॥కా గ్రంథములో మనము ఏమి కనుగొనగలము?

**(What do we find in the book of Acts):**

సంఘము యొక్క బోద మరియు తిరిగి జన్మించుట (మారు మనస్సు)ను గురించి మనము నేర్చుకొనగలము.

1. పురుషులు మరియు స్త్రీలు మారుమనస్సు పొందిరి (తిరిగి జన్మించిరి) (అపో॥కా 2:38-41- యోహాను 3:5 - నెరవేర్చబడింది)
2. పెంతే కోస్తు దినాన సంఘము ఆవిర్భవించబడింది (అపో॥కా 2:4-5)
3. సంఘము ఒకే నామమును బోదించినది, ఒకే నామములో బాప్తిస్మము ఇచ్చిరి. అది యేసు నామము, (నామము ఒక్కటే, బాప్తిస్మము ఒక్కటే) తిరిగి జన్మించిన అనుభవము - నీతిమూలముగా - ఆత్మమూలముగా (నీటి బాప్తిస్మము, ఆత్మ బాప్తిస్మము).
   - ఎ) యెరూషలేములోని సంఘము (అపో॥కా 2:38) - తిరిగి జన్మించినది
   - బి) సమరయలోని సంఘము (అపో॥కా 8:16) - తిరిగి జన్మించినది
   - సి) కైసరయలోని సంఘము (అపో॥కా 10:48) - తిరిగి జన్మించినది
   - డి) ఎఫెసులోని సంఘము (అపో॥కా 19:5) - తిరిగి జన్మించినది

యేసు తల్లియైన మరియు అపోస్తులందరు పరిశుద్ధాత్మ క్రుమ్మరింపు కొరకు ప్రార్థించిరి. (అపో॥కా 1:13-14, 2:4).

ఆత్మ వారికి వాక్శ్చక్తి ననుగ్రహించిన కొలది అన్యబాషలలో మాట్లాడడము పరిశుద్ధాత్మ బాప్తిస్మము బాప్తిస్యము పొందారనడానికి ఆధారమైయున్నది.

- ఎ) యెరూషములోని సంఘటన - అపో॥కా 2:4
- బి) కైసరయ సంఘములో - అపో॥కా 10:44-48
- సి) ఎఫెసు సంఘములో - అపో॥కా 19:1-6

**అపోస్తలుల కార్యముల గ్రంథములో మనము ఏమి కనుగొనలేము.**

**(What we do not find in the Book of Acts)**

1. మరియను గాని, అపోస్తులులను గాని, సంఘసభ్యులను గాని ఆరాదించినట్లు (అపో॥కా 3:12, 10:25-26, 14:14-15)
2. యేసు నామములో తప్ప యెహోవా నామములో బోదించినట్లు గాని, యెహోవా నామము ను అంగీకరించినట్లుగాని (అపో॥కా 4:12)
3. తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో బాప్తిస్మమిచ్చినట్లు.
4. ముచ్చడం బాప్తిస్మమునకు బదులుగా చిలకరింపు బాప్తిస్మము ఇచ్చినట్లుగా ( 1 కొరిందీ 7:14).

**III**. పత్రికలు : **(Epistles)**: సంఘములకు పత్రికలు **(Letters to the churches):**

(రోమా పత్రికనుండి ప్రకటన గ్రంథము వరకు)

అన్ని సంఘాలకు ఒకే విధమైన నిబద్ధతలు:(గలతీ 1:6-11, 1 కొరిందీ 11:16)

**పత్రికలలో మనము ఏమికనుగొనగలము? (What we are finding in these letters?)**

ఎ) యేసును ఎలా వెంబడించాలి మరియు ఎలా జీవించాలో నేర్చుకొనగలము.

బి) సంఘములోని విశ్వాసులకు, నాయకులకు ఈ పత్రికలు వ్రాయబడ్డాయి.

సి) విశ్వసించి, మారు మనస్సు పొందిన తరువాత యేసునామములో బాప్తిస్మము పొందాలి.

డి) పరిశుద్ధాత్మతో నింపబడిన తరువాత అన్యబాషలో మాట్లాడాలి.

**ఎందుకు ఈ పత్రికలు వ్రాయబడ్డాయి? (Why where these letters written?)**

ఎ) తిరిగి జన్మించిన క్రైస్తవులు పాపులు కాదని తెలియజేయుటకు ( 1 కొరి 6:9-11)

బి) క్రైస్తవులుగా ఎలా జీవించాలో చూపుట

సి) ఎలా ఆరాదించవలెనో వివరించుట.

డి) ఆత్మ ఫలాలు ఎలా చూపించాలో నేర్చుకొనుట (గలతీ 5:22-23)

ఇ) పరిశుద్ధజీవితాన్ని కొనసాగించుటకు వస్త్రలంకరణ ఎలా ఉండాలో సూచనలిచ్చుటకు.

ఎఫ్) సంఘాలలో బలమైన సిద్ధాంతాలు బోదించుట కొరకు.

**పత్రికలలో మనము ఏమి కనుగొనలేము? (What we do not find?)**

ఎ) ఒక వ్యక్తి బాప్తిస్మము పొంది (యుండడము కాదు) యుండనవరములేదు.

బి) ఒక వ్యక్తి పరిశుద్ధాత్మను పొందవలసిన అవసరము లేదు.

కారణం :- వారందరు యేసునామములో బాప్తిస్మము పొందారు పరిశుద్ధాత్మ చేత నింప బడ్డారు. సంఘాలు ఆత్మీయ మరణము తిరిగి పొందెదరు.

(రోమా 8:9, ప్రకటన 3:17-18)

గమనిక :- యోహాను 3:14, 5:1,
ఎఫెసు 2:8, 2 కొరిందీ 12:30
నూతన జన్మస్థానములో వేరొక లేఖనాలు లేవు
యోహాను 3:5, 4:21 అపో॥కా 3:38 చూడండి.

IV. **ప్రకటన గ్రంథము :** (The book of Revelation)

యేసు వలన యోహానులకు కలిగిన ప్రత్యక్షత

సంఘమెత్తబడిన తరువాత సంభవించబోయే సంఘటనలను గూర్చి ప్రకటన గ్రంథము 2 మరియు 3 వ అధ్యాయాల ద్వారా యోహానుకు, ఏడు సంఘములకు మరియు మన కందరికి ఇవ్వబడిన సందేశం అంతమందు తీర్పు జరుగును. పిదప ఆయన తన రాజ్యమును స్థాపించును మరియు క్రొత్త ఆకాశము, క్రొత్త భూమియుండును.

మూలవచనము 1:19 లోపుస్తక సంఘటనల యొక్క బాగాలు బయలు పరచబడినవి.

నీవు చూచిన వాటిని, ఉన్నవాటిని, వీటి వెంట కలుగబోవు వాటిని గూర్చిన సంగతులు వ్రాయుము.

చూచినవి:- ప్రతిసంఘంలో జరుగుచున్నదానిని దేవుడు ప్రత్యక్షపరిచాడు.

ఉన్నది:- సంఘము (సంఘకాలము) 2,3 అద్యాయాలు

కలుగబోవునవి:- సంఘమెత్తబడిన తరువాత భూమి మీద దేవుని తీర్పు.

1. పునాది రాళ్ళు
2. లేఖనములు దేవుని వలన కలిగినవని నమ్ముట
3. యేసుక్రీస్తు ఒక్కడే నిజదేవుడు మరియు ప్రభువని ప్రకటించుట
4. యేసునామములో తప్ప మరి ఏ నామములో రక్షణలేదు.
5. విశ్వాసపు మెట్లు ద్వారా రక్షణను పొందుట

    పాపములను బట్టి పశ్చాత్తాపము (మారుమనస్సు)
    పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము
    పరిశుద్ధాత్మభిషేకము

అందుకు నిదర్శనగా అన్యబాషలు మాట్లాడుట

6. దేవుని శక్తి వలన పాపమునుండి వేరు చేయబడి పరిశుద్ధంగా జీవించుట
7. దేవుని ఇంటిలో నమ్మకంగా ఉండుట
8. నీ జీవితములో దేవుడు జరిగించిన వాటిని బట్టి సాక్షిగా ఉండడం.
9. కృతజ్ఞతా హృదయముతో నిండి దేవున్ని స్తుతించుచూ ఆత్మ ఫలాలను ఫలించుట.

దేవుడు మిమ్మును ఆశీర్వాదించి, ఆయన తన జ్ఞానముతో నింపి శక్తివంతమైన వానిగా నిన్ను తన పరిచర్యలో వాడుకొనుగాక?

Writer
Pastor G R.Way
Germany

అనువాదం
పాస్టరు రూబేను గార్లపాటి
పొన్నూరు